ఎందయినా వుండాలిగా. వారి విషయం చెప్పలేదు..." అని సోంబాబు వైపు చూసాడు.

సోంబాబు ఉలుకూ, పలుకూ లేకుండా ర్చీలో పడుకున్నాడు. వెంటనే బ్బారావు పరుగెత్తుకెళ్ళి, శ్రీమతి వ్రాసిన వ్యాసం చదివి వినిపించాడు. ాభం లేకపోయింది.

'శంభో నా మొరా వినవా?' అని ండు పాటలు ఎలుగెత్తి పాడాడు. దీనికి ప్రయోజనం కనిపించకపోవటంతో బ్బారావు కాస్త కంగారుపడిన మాట స్తవం

అయినా ధైర్యం చిక్కబట్టుకుని, మన తెలుగు సినీ నటీమణులు గుర్తు ట్టలేనంత సన్నగా అయిపోయారట' న్నాడు. సోంబాబు కొంచెంకదిలి 'నేను మ్మను' అని తిరిగి బిగుసుకుపోయాడు.

సుబ్బారావుకు దిక్కు తోచలేదు. ్టరుకోసం వీధిలోకి పరిగెత్తబోయిన బ్బారావు అప్పుడే రిక్షా దిగుతున్న ్రమతిని చూసి ఆగిపోయాడు.

అతను గబగబ ఇంటిలోకి పరిగెత్తి మా ఆవిడ వచ్చిందోయ్' అన్నాడు.

దమయంతి కూడా ఇదె సమయంలో ఇంటోకి అడుగుపెట్టింది.

దమయంతిని చూడంగానే సోంబాబు గబుక్కున లేచి నిలబడ్డాడు. ఉత్తర క్షణంలో రాకెట్టులా దూసుకెళ్ళిపోయాడు. బయటకు

సోంబాబు ప్రవర్తన సుబ్బారావు కంతు పట్టలేదు.

'ఏమిటండీ! ఆయన ఎందుకలా హఠాత్తుగా వెళ్ళిపోయారు? తోడళ్ళు ల్లిద్దరూ ఏమిటి ముచ్చటిస్తున్నారు?' అడిగింది దమయంతి, కాస్త ఆశ్చర్యపోతూ.

'తోడళ్ళుళ్లా?' నిర్ఘాంతపడ్డాడు సుబ్బారావు.

'అబ్బ! తెలియకుండానే ఇంత సేపూ మాట్లాడారేం? రెండు రోజుల క్రితం ఈయనే గీతను చూడటానికొచ్చారు. సంబంధ స్థిరపడినట్లే. ఇంతకూ ఆయనేం అడిగారు? మీరేం ఉపదేశించారు?' అంది దమయంతి.

ఒక్కక్షణం కాళ్ళకింద భూమి కదిలి పోతున్నట్లనిపించింది సుబ్బారావుకు. తాను చేసింది గీతోపదేశమో లేక బ్రెయిన్ వాషో అంతుపట్టక అక్కడే మూర్ఛపోయాడు సుబ్బారావు.